E-KABURU E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 26-04-2025 (వారం) శనివారం
హైదరాబాద్ పేజీలు–6
e-kaburu.com


రేవంత్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా 3లో



## కాళేశ్వరం ప్రాజెక్ట్ బీఆర్ఎస్ జాగీర్ కాదు.. ఉత్తమ్ ఫైర్


» 2లో



## సమ్మిట్ ద్వారా తెలంగాణకు పెట్టుబడులు..


» 2లో

## ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ కన్నుమూత



» 2లో

## పాక్ జాతీయుల వీసా సస్పెన్షన్లు: సీఎంలతో మాట్లాడిన అమిత్‌షా..!



**భారత్‌లోని పాక్ జాతీయులను స్వదేశానికి పంపేందుకు కేంద్రం చకచక చర్యలు చేపడుతోంది.**

ఈ కబురు: ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు.గతంలో సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంది. ఇక పాక్ నుంచి కొత్త దరఖాస్తుదారులకు వీసా సర్వీసులను తక్షణమే నిలిపివేశామని విదేశాంగ శాఖ పేర్కొంది. దీంతోపాటు పాక్‌లో ఉన్న భారత జాతీయులు తిరిగి వచ్చేయాలని అడ్వైజరీ జారీ చేసింది. అదే సమయంలో ఇక్కడ పాక్ జాతీయులు గడువు ముగిసేలోపు దేశం విడిచి వెళ్లిపోవాలని హెచ్చరించింది.

తరువాయి 2లో

## ప్రధాని మోడీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నా.. రేవంత్ ప్రకటన




- పహల్గాం దాడిపై కాంగ్రెస్ పార్టీ ఘాటుగా స్పందన.
- ఉగ్రవాదంపై పోరుకు ప్రధాని మోడీకి సీఎం రేవంత్ సంపూర్ణ మద్దతు
- ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకుని పాక్‌కు గట్టి జవాబు ఇవ్వాలి.
- హైదరాబాద్‌లో కొవ్వొత్తుల ర్యాలీకి విస్తృత ప్రజా మద్దతు
- ఉగ్రదాడులపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్

ఈ కబురు: పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, భారత్ సమ్మిట్‌కు విచ్చేసిన విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో నగరవాసులు పాల్గొని పహల్గాం మృతులకు సంతాపం తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినదించారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా నిర్మూలించాలన్నారు.

తరువాయి 2లో

## నీళ్లు ఆపుతే మోడీ శ్వాస ఆపేస్తాం.. హాఫీజ్ పాత వీడియో వైరల్



» 3లో

## అమెరికా కోసమే చెత్త పనులన్నీ చేశాం.. ఉగ్రవాదులకు శిక్షణను అంగీకరించిన పాక్..!



» 3లో

## వక్ఫ్ (సవరణ) చట్టంపై సుప్రీంకోర్టులో కేంద్రం కౌంటర్ అఫిడవిట్

» 3లో



## ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా.. పూర్తి మద్దతిస్తాం: రాహుల్ గాంధీ

» 3లో



## బందిపొరాలో ఎన్‌కౌంటర్.. లష్కరే టాప్ కమాండర్ హతం..!



**పహల్గాం దాడి నిందితుల కోసం గాలింపు చేపట్టగా లష్కరే టాప్ కమాండర్ ఆచూకీ తెలిసింది. దీంతో భద్రత బలగాలు అతడిని మట్టుబెట్టాయి.**

ఈ కబురు:జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర మూకలపై భద్రతా దళాలు తుపాకులు గర్జిస్తున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న వారి కోసం జల్లెడపడుతున్న భద్రతా దళాలకు బందీపొరాలో అల్తాఫ్ ఆచూకీ తెలిసింది. శుక్రవారం ఉదయం ఆర్మీపోలీసు దళాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఉగ్రవాదులను గుర్తించడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. తొలుత ఓ ఉగ్రవాది గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా దళాల్లోని అధికారి బాడీగార్డులకు తూటాలు తాకాయి. ఈక్రమంలో అల్తాఫ్‌ను మట్టుబెట్టాయి. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కశ్మీర్‌లో అడుగుపెట్టిన వేళ ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.

తరువాయి 2లో

## ఉగ్రవాదాన్ని ఉపేక్షించొద్దు : భారత్ సమ్మిట్‌లో విదేశీ ప్రతినిధులు

→ 3లో




## పహల్గామ్ దాడి.. ఒక ఆదిల్ ప్రాణం ఇస్తే మరో ఆదిల్ ప్రాణం తీశాడు



» 3లో



» 3లో

## నియంత్రణ రేఖ వెంట పాక్ ఆర్మీ దుశ్చర్య.. భారత సైన్యంపై కాల్పులు

» 3లో


## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో ఎంఐఎం గెలుపు

## రైల్వే ఆస్తులు, కశ్మీరీ పండిట్‌లే లక్ష్యంగా ఉగ్రవాదుల ప్లాన్?



» 3లో

# పాక్ జాతీయుల వీసా సస్పెన్షన్లు: సీఎంలతో మాట్లాడిన అమిత్‌షా..!



మొదటి పేజీ తరువాయి

గతంలో సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంది. ఇక పాక్ నుంచి కొత్త దరఖాస్తుదారులకు వీసా సర్వీసులను తక్షణమే నిలిపివేశామని విదేశాంగ శాఖ పేర్కొంది. దీంతోపాటు పాక్‌లో ఉన్న భారత జాతీయులు తిరిగి వచ్చేయాలని అడ్వైజరీ జారీ చేసింది. అదే సమయంలో ఇక్కడ పాక్ జాతీయులు గడువు ముగిసేలోపు దేశం విడిచి వెళ్లిపోవాలని హెచ్చరించింది.

పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది అమాయకుల ప్రాణాలు తీయడంతో భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో పాక్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ నిర్ణయించింది. దీంతో సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు.. పాక్ జాతీయులు భారత్‌ను వీడాలని నిర్ణయం తీసుకుంది.

# ప్రధాని మోడీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నా.. రేవంత్ ప్రకటన





ఈ కబురు: పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, భారత్ సమ్మిట్‌కు విచ్చేసిన విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో నగరవాసులు పాల్గొని పహల్గాం మృతులకు సంతాపం తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినదించారు.ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా నిర్మూలించాలన్నారు.

కశ్మీర్‌లో పర్యాటకులపై దాడి చేసి చంపేయడం తీవ్రమైన ఘటన అని అన్నారు. ఇతరహా ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం డిమాండ్ చేశారు. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేస్తూ తీవ్రవాదాన్ని అంతం చేయాలన్నారు. అంతా ఏకమై ఉగ్రవాదంపై పోరాడాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై పోరులో 140 కోట్ల మంది ప్రజలు ప్రధాని వెంట ఉంటారని చెప్పారు.

**అగ్రికల్చర్ యూనివర్సిటీ మధ్య ఒప్పందం**

ఈ విషయంలో మోడీకి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 1971లో పాకిస్థాన్‌ను ఇందిరాగాంధీ గట్టిగా బుద్ధి చెప్పారని, ఆనాడు ఇందిరాగాంధీని దుర్గామాతతో వాజ్‌పేయ్‌పోల్చారని పేర్కొన్నారు. మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలి అని అన్నారు. పీవోకేను భారత్‌ను కలపాలి, ఇందిరాగాంధీని గుర్తుకుతెచ్చుకొని పాకిస్తాన్‌కు మరోసారి గట్టిగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి పథంలో నడుస్తున్న భారత్‌పై ఉగ్రదాడి జరిగిందని, పార్టీలు, సిద్ధాంతాలకు

మొదటి పేజీ తరువాయి

అతీతంగా ఉగ్రవాదంపై పోరు చేయాలన్నారు. ఉగ్రదాడికి పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాలి అని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్‌చేశారు. ఉగ్రవాద దాడుల్ని తిప్పికొట్టే క్రమంలో వారికి గట్టి జవాబిచ్చేందుకు నాటి ప్రధాని ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. 1967, 1971 లో జరిగిన సంఘటనలను ఆయన గుర్తు చేశారు. పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉగ్రమూకలకు ధీటైన జవాబివ్వాలని ఆయన కేంద్రానికి పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం చేపట్టే ప్రతీ చర్యకు మద్దతు పలికేందుకు అందరం సిద్ధంగా ఉన్నామని వివరించారు.

**దుర్గామాత ఇందిర..**

"1967, 1971లో కూడా పాకిస్తాన్ భారత్ పై కవ్వింపు చర్యలకు పాల్పడింది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ వారిగి గట్టి జవాబిచ్చారు. ఒక్క దెబ్బతో పాకిస్తాన్ ను పాకిస్తాన్, బంగ్లాదేశ్ అనే రెండు ముక్కలు చేశారు. ఆ సందర్భంలో ఇందిరాగాంధీని ప్రతిపక్ష నేత వాజ్ పేయ్ దుర్గామాతతో పోల్చారు." అని గుర్తు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రధాని మోదీ దుర్గామాత భక్తులుఅని, ఆయన ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఇందిర లాగా ఉగ్రవాదులకు గట్టి జవాబివ్వాలన్నారు. ఈ పోరాటంలో కోట్లాది భారతీయులంతా కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా ఉంటారని, ఒక్క దెబ్బతో పాకిస్తాన్ ను రెండు ముక్కలు చేయాలని కోరారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ లో కలపాలన్నారు పహల్గాం ఉగ్రదాడుల్ని కాంగ్రెస్ పార్టీ నేతలు ముక్త కంఠంతో ఖండించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలు జరిగాయి. హైదరాబాద్ లో పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమైన కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా సీఎం రేవంత్ వెంట నడిచారు. ఈ ర్యాలీకి ఎంఐఎం నేతలు, సామాన్యులు కూడా తరలి వచ్చారు. కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ చేపట్టారు. పహల్గాం బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. అనంతరం ఇందిరాగాంధీ విగ్రహం ముందు కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం ప్రకటించారు. సెల్ ఫోన్ లైట్లు వెలిగించి పాకిస్తాన్ కుట్రలను తిప్పికొడతామని నినాదాలు చేశారు.

దేశం ప్రశాంతంగా ఉన్న వేళ.. ఉగ్రవాదుల దాడి అందర్నీ కలచివేసిందని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పహల్గాంలో భారత పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడులను ఖండిస్తున్నామని చెప్పారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అందరూ ఏకమై తీవ్రవాదాన్ని అంతమొందించి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలన్నారు. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఉగ్రవాద దాడుల్లో మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని, ఆ కుటుంబాలకు అందరం అండగా నిలబడి మనోధైర్యాన్ని ఇవ్వాలని చెప్పారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోడానికి అందరం కృషి చేయాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. క్లిష్ట సమయాల్లో దేశ పౌరులంతా ఒకే తాటిపైకి రావాలని దేశం కోసం అందరం కలసి కట్టుగా పోరాడాలన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ బీఆర్ఎస్ జాగీర్ కాదు.. ఉత్తమ్ ఫైర్



మొదటి పేజీ తరువాయి

ఈ కబురు: కాళేశ్వరం ప్రాజెక్ బీఆర్ఎస్ సొంత జాగీర్ కాదని.. ప్రజాధనంతో ప్రజల ప్రాణాలతో చెలగాట మాడితే చూస్తూ సహించేది లేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై జాతీయ ప్రాజెక్టుల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) ఇచ్చిన నివేదికతో ప్రజల ఎదుట బీఆర్ఎస్ పార్టీ దోషిగా నిర్ధారణ అయ్యిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన కాళేశ్వరం నిర్మాణం అంశంపై అత్యున్నత నాణ్యత ప్రమాణాలు పాటించే జాతీయ ప్రాజెక్టుల భద్రతా సంస్థ వెలువరించిన నివేదికే ఇందుకు అద్దం పడుతున్నదన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ఎందుకూ పనికిరాకుండా పోయినా ఆ నిర్మాణాలు తమ గొప్పతనమని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి గత ప్రభుత్వం అధిక వడ్డీలతో లక్ష కోట్లు రుణం తీసుకొచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ఆయన దుయ్యబట్టారు. ఇంత జరిగాక కూడా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికపై సమగ్రమైన అధ్యయనం చేసి తదుపరి చర్యల కోసం మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రైతుల కోసం నిర్మించింది ఎంత మాత్రం కాదని.. నాటి అధికార పార్టీ నేతలు జేబులు నింపుకోవడానికే దీనిని వినియోగించుకున్నారని ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలను గుర్తించి అందుకు బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అంశంలో ఏ ఒక్కరినీ ఉపేక్షించేది లేదని, బాధ్యులైన వారికి శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన రూపకల్పన, నిర్వహణ లోపాలు బయట పడ్డాయని అన్నారు. బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నిరుపయోగంగా మారినా రాష్ట్రంలో ధాన్యం దిగుబడి రికార్డు సృష్టించిందని చెప్పారు.

# బందిపోరాలో ఎన్‌కౌంటర్.. లష్కరే టాప్ కమాండర్ హతం..!



**పహల్గాం ఉగ్రమూకకు నేరుగా హఫీజ్ సయీద్‌తో లింకులు..**

పహల్గాంలో ఉగ్రదాడి వెనక లష్కరే చీఫ్ హఫీజ్ సయీద్ పాత్ర నేరుగా ఉన్నట్లు దర్యాప్తు బృందాలు గుర్తించాయి. కశ్మీర్‌లో చురుగ్గా పనిచేస్తున్న మాడ్యూల్‌ను అతడే స్వయంగా నియంత్రిస్తున్నట్లు గుర్తించారు. దీనిలో అత్యధిక మంది విదేశీ ఉగ్రవాదులు, కొందరు మాత్రమే స్థానికులు ఉండేటట్లు చూసుకొన్నారు. వీరికి అండగా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, లాజిస్టిక్స్, దాక్కొనేందుకు ప్రదేశాలు ఏర్పాటుచేసేందుకు కొందరు స్థానికులు పనిచేసేవారు.

ఈ ఉగ్రబృందం కొన్నేళ్ల నుంచి ఇక్కడ చాలా దాడుల్లో పాల్గొంది. గత రెండేళ్లలో జరిగిన సోనమార్గ్, బూటపత్రి, గందర్బాల్ జరిగిన హైప్రొఫైల్ దాడుల్లో కూడా ఇవి పాల్గొన్నాయి. గతేడాది అక్టోబర్‌లో బూటపత్రిలో ఇద్దరు ఆర్మీ సిబ్బందిని హత్య చేసింది. అదే నెలలో సోనమార్గ్ సొరంగంలో పనిచేస్తున్న ఆరుగురు కార్మికులను కాల్చిచంపింది. ఈ ఉగ్ర బృందంలో కీలక సభ్యుడైన జునైద్ అహ్మద్ భట్ డిసెంబర్‌లో భద్రతా దళాలు దాచిగామ్ వద్ద ఎన్‌కౌంటర్ చేశాయి. మిగిలిన ఉగ్రవాదులు పారిపోయారు. ఆ తర్వాత ఈ బృందం చాలాకాలం అడవుల్లో ఎవరి కంటా పడకుండా గడిపింది.

ఈ బృందం నేరుగా హఫీజ్ సయీద్, అతడి డిప్యూటీ సైఫుల్లా నుంచే ఆర్డర్లు తీసుకొనేది. ఇంటెలిజెన్స్ బృందాల అంచనాల ప్రకారం వీరికి భావజాలంతో పాటు ఇతర ఏర్పాట్లు వ్యూహాత్మకంగా సలహాలు, సూచనలు పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ, మిలిటరీ నుంచి వచ్చేవని తెలిపారు. ఈ ఉగ్ర మూక పహల్గాంలో మూడు ప్రదేశాల్లో అత్యధికమందిని చంపారు. తొలుత ఒకచోట ఐదుగురిని కాల్చగా.. మైదాన ప్రాంతంలో ఇద్దరిని.. పారిపోయేందుకు యత్నించిన వారిలో చాలామందిని కంచె వద్ద హత్య చేశారు. ఈ ఉగ్రమూకలో హాషీమ్ మూసా, అలిభాయ్ పాక్ జాతీయులు. ఈ మొత్తం బృందంలో ప్రతి సభ్యుడిపైనా ప్రభుత్వం రూ.20 లక్షల రివార్డ్‌ను ప్రకటించింది.

# సమ్మిట్ ద్వారా తెలంగాణకు పెట్టుబడులు..



ఈ కబురు : భారత్ సమ్మిట్ చారిత్రాత్మకమైనదని, దీనిని ద్వారా ప్రపంచ దేశాలకు కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం దిశా నిర్దేశం చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రపంచంలో కోల్డ్ వార్ జరుగుతున్న సమయంలో ప్రపంచం మొత్తం రెండు కూటములుగా విడిపోయినప్పుడు కొన్ని దేశాలతో కలిసి ఆనాటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అలీన విధానాన్ని తీసుకొని ప్రపంచానికి దిశా నిర్దేశం చూపారని వివరించారు. శుక్రవారం హెచ్ఐసిసిలో జరిగిన భారత్ సమ్మిట్ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం తర్వాత ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అహింస సత్యం సామాజిక న్యాయం అనే మూడు ప్రాథమిక మూల సిద్ధాంతాలతో మరోసారి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భారత్ సమ్మిట్ ద్వారా దిశా నిర్దేశం చేస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాల ఆధారంగా భారత్ సమ్మిట్ జరుగుతున్నదని, ఈ సమ్మిట్ లో శాంతి కాముకులు, ప్రపంచ న్యాయం కోరుకునేవారు, ప్రోగ్రెసివ్ ఆలోచనలు కలిగిన వారు 8 ప్యానెల్స్‌గా చర్చల్లో పాల్గొన్నారని తెలిపారు. 100 దేశాల నుంచి 350 మంది ప్రతినిధులు హాజరై లింగ న్యాయం, ఫెమినిస్ట్ ఫ్యూచర్, ఫ్యాక్ట్ వర్సెస్ ఫిక్షన్, కౌంటరింగ్ డిస్ ఇన్ఫర్మేషన్, యూత్ అండ్ పాలిటిక్స్ ఆఫ్ టుమారో, షేవింగ్ న్యూ మల్టీ ల్యాటరీజం వంటి అంశాలపై లోతుగా చర్చించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హైదరాబాదులో నిర్వహించే భారత్ సమ్మిట్ కార్యక్రమం చారిత్రాత్మకమైన సమ్మిట్ గా నిలిచిపోతుందని అభివర్ణించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమం గురించి భారత్ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పామన్నారు. సామాజిక న్యాయం, అభివృద్ధిని మేళవించి కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలను ఏ విధంగా ముందుకు తీసుకుపోతున్నామో ప్రపంచ ప్రతినిధులకు వివరించామని వెల్లడించారు. క్లీన్ అండ్ గ్రీన్ న్యూ ఎనర్జీ పాలసీ ద్వారా 2035 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, రీజినల్ రింగ్ రోడ్ ఔటర్ రింగ్ రోడ్డు మధ్య ఏర్పాటు చేస్తున్న క్లస్టర్స్, ఫ్యూచర్ సిటీ, మూసి పునర్జీవం, నాలెడ్జ్ ఐటీ సెంటర్, ఇందిరా గిరి జల వికాసం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు, రాజీవ్ యువ వికాసం తదితర పథకాల గురించి భారత్ సమ్మిట్ హాజరైన ప్రతినిధులకు వివరించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అమలు చేస్తున్న సంక్షేమం పట్ల ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేశారని వెల్లడించారు. దేశానికే మోడల్ గా నిలవబోతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా ప్రతినిధులను కోరినట్లు చెప్పారు. అదేవిధంగా లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీసుకున్న గ్లోబల్ జస్టిస్ నిర్ణయాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని ఈ సమ్మిట్ కు హాజరైన ప్రతినిధులు స్వాగతించి, అభినందించారని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ లో ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు నిరసనగా, బాధితులకు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించాలని ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించే కొవ్వొత్తుల ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొంటామని భారత్ సమ్మిట్ కు హాజరైన ప్రతినిధులు తెలిపారని పేర్కొన్నారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా దేశం కోసం అందరం ఒక్కటై నిలబడదామని పిలుపునిచ్చారు. శాంతి, అహింసా మార్గంలో గ్లోబల్ జస్టిస్ కోసం కాంగ్రెస్ తో కలిసి రావాలని కోరారు.

**భారత్‌సమ్మిట్‌చరిత్రలో నిలిచిపోతుంది : మాజీ కేంద్ర మంత్రి సల్మాన్‌ఖుర్షీద్**

తెలంగాణలో భారత్ సమ్మిట్‌నిర్వహించడం గర్వంగా ఉందని, ఈరాష్ట్రం పేరు చరిత్రలో నిలిచిపోతుందని మాజీ కేంద్ర మంత్రి సల్మాన్‌ఖుర్షీద్ తెలిపారు. సమావేశంలో తెలంగాణలో చేపడతున్న అభివృద్ధి పనులు గురించి చర్చడం జరిగిందని, పేదలకు ప్రవేశపెట్టే పథకాలు పలు దేశాలకు చెందిన ప్రతినిధులు ప్రశంసలు కురిపించారని వెల్లడించారు. ఇలాంటి సమ్మిట్‌లునిర్వహిస్తే విదేశాల నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయని దీంతో యువతకు ఉపాధి మార్గాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఉగ్ర దాడులను కాంగ్రెస్‌పార్టీ సహించదని, వారిపట్ల కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, తాము పూర్తి మద్దతు ఇస్తామని వెల్లడించారు.

# ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ కన్నుమూత

**భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మాజీ ఛైర్మన్ డా. కృష్ణస్వామి కస్తూరిరంగన్(84) తుదిశ్వాస విడిచారు.**

ఈ కబురు,ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మాజీ ఛైర్మన్ డా. కృష్ణస్వామి కస్తూరిరంగన్ బెంగళూరులోని తన నివాసంలో కన్నుమూశారు. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 19901994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు (1994 2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 200309 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు. మోదీ సర్కార్ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా పనిచేశారు. కస్తూరిరంగన్ మృతిపట్ల ప్రధాని నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. ఆయన దార్శనిక నాయకత్వం, నిస్వార్థ సహకారం దేశానికి ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందన్నారు. భారతదేశ అంతరిక్ష రంగాన్ని కొత్త శిఖరాలకు చేర్చారని కీర్తించారు. ఆయన నాయకత్వంలో ఇస్రో ప్రతిష్ఠాత్మక ఉపగ్రహ ప్రయోగాలను చేసిందని గుర్తు చేసుకున్నారు. ఇస్రో మాజీ ఛైర్మన్ మృతిపట్ల కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా.. పూర్తి మద్దతిస్తాం: రాహుల్ గాంధీ



**ఉగ్రదాడిపై కేంద్ర ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా తాము పూర్తి మద్దతిస్తామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.**

ఈ కబురు: భారతీయులందరూ ఐక్యంగా ఉండటం అవసరమని.. తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, దీనిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని స్పష్టం చేశారు. శ్రీనగర్‌లో పర్యటించిన రాహుల్.. లెఫ్టినెంట్ గవర్నర్, సీఎంతో భేటీ కావడంతోపాటు ఉగ్రదాడి బాధితులను కలిసి భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ''సమాజాన్ని విభజించడం, సోదరుల మధ్య తగాదాలు సృష్టించడమే ఉగ్రవాదుల పని. ఈ ఉగ్రచర్యను జమ్మూ కశ్మీర్ మొత్తం ఖండించింది. వీరికి యావద్దేశం పూర్తి మద్దతుగా నిలిచింది. భారతీయులంతా ఐక్యంగా ఉండటం ఎంతో ముఖ్యం. అప్పుడే ఉగ్ర చర్యలను, వారి ప్రయత్నాలను దీటుగా ఎదుర్కోగలం. కశ్మీర్‌తో పాటు దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారిపై కొందరు దాడులు చేయడం అత్యంత బాధాకరం. మనందరం ఐక్యంగా ఉండి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలి. లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రితోనూ భేటీ అయ్యా. ఏం జరిగిందో వారు వివరించారు. మా పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని వారిద్దరికీ హామీ ఇచ్చా'' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**వరుస సమీక్షలతో ఆర్మీ చీఫ్..**

భారత ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కశ్మీర్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతోనూ భేటీ అయ్యారు. సరిహద్దులో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను ఆయనకు వివరించినట్లు సమాచారం. శ్రీనగర్, ఉదంపుర్‌లో పర్యటించిన ఆర్మీ చీఫ్.. కశ్మీర్ లోయలోని ఆర్మీ కమాండర్లు, ఇతర భద్రతా ఏజెన్సీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. కాల్పుల విరమణ ఒప్పందానికి పాకిస్థాన్ సైన్యం తూట్లు పొడుస్తున్న వేళ ఈ వరుస సమీక్షలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# రైల్వే ఆస్తులు, కశ్మీరీ పండిట్‌లే లక్ష్యంగా ఉగ్రవాదుల ప్లాన్?



**కశ్మీర్ లోయలో పనిచేస్తున్న స్థానికేతరులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు ప్రణాళికలు వేస్తున్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.**

ఈ కబురు: రైల్వే మౌలిక సదుపాయాలు, కశ్మీరీ పండిట్‌లతోపాటు కశ్మీర్ లోయలో పనిచేస్తున్న స్థానికేతరులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు ప్రణాళికలు వేస్తున్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో భద్రతా దళాలు మరింత అప్రమత్తమైనట్లు అధికారులు వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం నిఘా వర్గాలు ఈ విషయాలను పసిగట్టినట్లు తెలిసింది. జమ్మూ కశ్మీర్‌లో పనిచేసే స్థానికేతరులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా అక్కడ పనిచేస్తున్న రైల్వే ఉద్యోగుల్లో ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నుంచి వెళ్లినవారే. దీంతో దాడుల ముప్పు దృష్ట్యా రైల్వే భద్రతా సిబ్బంది తమ బ్యారక్‌ల నుంచి బయటకు రాకుండా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు కశ్మీరీ పండిట్‌ల లక్ష్యంగా దాడులు చేసేందుకు పాకిస్థాన్ ఐఎస్ఐ ప్రణాళికలు వేస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. వీరితోపాటు శ్రీనగర్, గాందెర్బల్ జిల్లాల్లోని పోలీసు సిబ్బందికి కూడా హెచ్చరికలు జారీ చేశాయి. ఉగ్రదాడుల ముప్పు పొంచి ఉందన్న వార్తల నేపథ్యంలో భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయి. రైల్వే ప్రాజెక్టులను ధ్వంసం చేసే ప్రయత్నాలను అడ్డుకునేందుకు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఆర్పీఎఫ్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వచ్చినట్లు సమాచారం.

# ఉగ్రవాదాన్ని ఉపేక్షించొద్దు : భారత్ సమ్మిట్‌లో విదేశీ ప్రతినిధులు




ఈ కబురు : ప్రపంచ దేశాలన్నీ ఉగ్రవాదాన్ని ఉపేక్షించవద్దని కొందరు విదేశీ ప్రతినిధులు పేర్కొన్నారు. పహల్గామ్‌లో జరిగిన అనాగరిక ఉగ్రవాద దాడి పై విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాద దాడి దాడిలో 26 మంది అమాయక పౌరులు మరణించారు, అనేక మంది గాయపడ్డారని, ఇందుకు ఇండియన్‌పీపుల్స్‌కు మేం సంఘీభావాన్ని తెలియజేస్తున్నాం. వరల్డ్ వైడ్‌గా ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు అడుగులు వేయాలన్నారు. ఈ సమ్మిట్లో ఉగ్రవాదం రూపుమాపే దిశగా ఆలోచన చేసి, ప్రపంచానికి ఒక ఈ సమ్మిట్ ద్వారా మెసేజ్ ఇవ్వాలన్నారు. హైదరాబాద్ లోని హెచ్ఐసీసీ శుక్రవారం ప్రారంభమైన భారత్‌సమ్మిట్‌కు విచ్చేసిన విదేశీ ప్రతినిధులు భారత్ సమ్మిట్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన నులు రాట్నం, తెలంగాణ ప్రభుత్వం ఎగ్జిబిషన్, భారత సమ్మిట్ లోగో ఫోటో సెషన్ ఇతరత్ర ప్యానల్ డిస్కషన్ హాళ్లను ప్రత్యేకించి సందర్శించారు. కొందరు విదేశీ డేలిగెట్స్ నులు రాట్నం నుంచి నులు వలికేందుకు ప్రయత్నించారు. ఇండియా నులురాట్నానికి సంబంధించి విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో ఏర్పాటు చేసి ఈ భారత్‌సమ్మిట్‌ను విదేశీ డెలిగేట్స్ గ్రేట్ సమ్మిట్‌గా అభివర్ణించారు. అలాగే, భారత సమ్మిట్ లోగో ఫోటో సెషన్ వద్ద విదేశీ డెలిగేట్స్ ఐక్యత, శాంతి, సామరస్యం నెలకొల్పేందుకు ప్రపంచ దేశాలు సంఘటితం కావాలని తమ

# నియంత్రణ రేఖ వెంట పాక్ ఆర్మీ దుశ్చర్య.. భారత సైన్యంపై కాల్పులు



**నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ సైన్యం కాల్పులకు దిగింది. దీనికి భారత్ దీటుగా బదులిస్తోంది.**

ఈ కబురు: పహల్గాం ఉగ్ర దాడితో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ సరిహద్దుల్లో అలజడి చోటుచేసుకుంది. దాయాది సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి దుశ్చర్యకు పాల్పడింది. నియంత్రణ రేఖ వెంబడి పలు ప్రాంతాల్లో పాక్ పోస్టుల నుంచి కాల్పులకు తెగబడింది. శత్రువుల దాడిని భారత ఆర్మీ సమర్థంగా ఎదుర్కొంటోంది. పాక్ సైన్యం కాల్పులకు దీటుగా బదులిస్తోంది. అర్ధరాత్రి నుంచి ఈ కాల్పులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని, ఎవరికీ గాయాలు కాలేదని ఆర్మీ అధికారి ఒకరు వెల్లడించారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు, జమ్మూకశ్మీర్‌లోని బందిపొరాలో శుక్రవారం ఎన్‌కౌంటర్ జరుగుతోంది. ఈ జిల్లాలోని కుల్నార్ బజిపొరా ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో భద్రతా సిబ్బంది నిర్బంధ తనిఖీలు చేపట్టారు. ఈక్రమంలో జవాన్లను చూసిన ముష్కరులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులకు దిగారు. ప్రస్తుతం ఇక్కడ ఎన్‌కౌంటర్ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు.

**కశ్మీర్‌కు ఆర్మీ చీఫ్**

తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది నేడు జమ్మూకశ్మీర్‌కు వెళ్లారు. శ్రీనగర్, ఉదమ్‌పూర్‌లో పర్యటించనున్నారు. కశ్మీర్ లోయలోని ఆర్మీ కమాండర్లు, ఇతర భద్రతా ఏజెన్సీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. సరిహద్దుల వద్ద కాల్పుల విరమణ, పహల్గాం దాడి నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భారత్, పాక్ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది.



# రేవంత్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా

ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టేయాలని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ ప్రసంగాలకు పరువు నష్టం ఉండదని అందులో పేర్కొన్నారు. ఈ మేరకు పలు సుప్రీంకోర్టు తీర్పులను రేవంత్‌రెడ్డి పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. తదుపరి విచారణను జూన్ 12వ తేదీకి వాయిదా వేసింది. గతేడాది కొత్తగూడెం సభలో జరిగిన బహిరంగ సభలో నిరాధార ఆరోపణలు చేశారని రేవంత్ రెడ్డిపై భాజపా క్రిమినల్ పిటిషన్ దాఖలు చేసింది. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని ఆయన ఆరోపించారని అందులో పేర్కొంది. దీంతో భాజపా పరువుకు నష్టం కలిగిందని పిటిషనర్ కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇప్పటికే దీనిపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. రేవంత్‌రెడ్డి ప్రసంగించిన ఆడియో, వీడియో సాక్ష్యాలను పిటిషనర్ కోర్టుకు సమర్పించారు. కాసం వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని ప్రజాప్రతినిధుల కోర్టు నమోదు చేసింది. ఈక్రమంలో ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రేవంత్‌రెడ్డికి హైకోర్టులో స్వల్ప ఊరట నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి రేవంత్‌రెడ్డికి మినహాయింపు ఇస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. అయితే, ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న కేసుపై మాత్రం స్టేకు నిరాకరించింది.

# హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో ఎంఐఎం గెలుపు

**హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో ఎంఐఎం గెలిచింది. ఆ పార్టీ అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ విజయం సాధించారు.**

ఈ కబురు,హైదరాబాద్: హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో ఎంఐఎం గెలిచింది. ఆ పార్టీ అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ విజయం సాధించారు. ఆయనకు 63 ఓట్లు వచ్చాయి. భాజపా అభ్యర్థి గౌతమ్‌రావుకు 25 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికలో భాజపా, ఎంఐఎం మాత్రమే పోటీ చేశాయి. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి 22 ఏళ్ల తర్వాత ఎన్నిక జరిగింది. భాజపా అనూహ్యంగా అభ్యర్థిని బరిలో దింపడంతో ఈ ఎన్నిక చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 23న ఎన్నిక జరిగింది. ఇక్కడ మొత్తం 112 మంది ఓటర్లు ఉన్నారు. అత్యధిక ఓట్లు ఎంఐఎంకు ఉండగా.. తర్వాత స్థానంలో భాజపా ఉంది. ఎంఐఎంకు 49 ఓట్లుండగా ఇతర పార్టీల మద్దతు లభించింది. మొత్తం ఓటర్లలో 81 మంది కార్పొరేటర్లు కాగా, 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు. ఎక్స్ అఫీషియో సభ్యుల్లో 9 మంది ఎంపీలు, 15 మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎమ్మెల్సీలు ఉన్నారు. ఎంఐఎం, భారాసలకు ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్లు 9 చొప్పున ఉండగా.. కాంగ్రెస్‌కు ఏడు, భాజపాకు ఆరు ఉన్నాయి.

# వక్ఫ్ (సవరణ) చట్టంపై సుప్రీంకోర్టులో కేంద్రం కౌంటర్ అఫిడవిట్



**వక్ఫ్ (సవరణ) చట్టం-2025 చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై కేంద్రం సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది.**

ఈ కబురు: వక్ఫ్ (సవరణ) చట్టం2025 చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై కేంద్రం సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. వక్ఫ్ చట్టం సరైందేనని సమర్థించుకుంది. ఈ చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని కోరింది. ఈ చట్టంలో చేసిన పలు సవరణలు మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కుల్ని హరిస్తాయనే తప్పుడు ప్రాతిపదికపై పిటిషన్లు ఉన్నాయని ఆరోపించింది. ఆర్టికల్ 32 ప్రకారం ఒక చట్టాన్ని సుప్రీంకోర్టు సమీక్షించవచ్చని తెలిపింది. కాకపోతే, పార్లమెంటరీ ప్యానెల్ ద్వారా సమగ్రమైన, లోతైన, విశ్లేషణాత్మక అధ్యయనం అనంతరమే వక్ఫ్ చట్టానికి సవరణలు చేసిందని తెలిపింది. గతంలో ఉన్న నిబంధనలతో ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం జరిగిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఈ మేరకు 1332 పేజీలతో దాఖలు చేసిన ప్రాథమిక కౌంటర్ అఫిడవిట్‌లో ఈ చట్ట సవరణల్ని సమర్థించుకుంది. 2013 తర్వాత ఆశ్చర్యకరంగా వక్ఫ్ భూమి భారీగా పెరిగిందని పేర్కొంటూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ షెర్షా సి షేక్ మొహిద్దీన్ అఫిడవిట్ దాఖలు చేశారు. వక్ఫ్ చట్టం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ 72 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై ఏప్రిల్ 17న సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే ముందు దీనిపై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం తెలిపింది. అయితే, అప్పటివరకు వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను మే 5కు వాయిదా వేసిన విషయం తెలిసిందే.

# పహల్గామ్ దాడి.. ఒక ఆదిల్ ప్రాణం ఇస్తే మరో ఆదిల్ ప్రాణం తీశాడు



ఈ కబురు: పహల్గామ్ దాడి ఘటన దేశం మొత్తాన్ని విషాదంలోకి నెట్టివేసిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులను ఏరిపారేస్తోంది. పాక్ ఉగ్రమూకలపై మెరుపుదాడులకు పాల్పడుతోంది. ఈ నేపథ్యంలో బార్డర్ వద్ద యుద్ధవాతావరణం నెలకొంది. ఇండియా పాకిస్థాన్ మధ్య యుద్ధం జరిగే అవకాశాలు కూడా ఉన్నాయనే సూచనలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే పహల్గామ్ ఉగ్రదాడిలో ఉగ్రవాదులు హిందువులనే టార్గెట్ చేసుకుని హతమార్చినట్టు బాధితులు చెప్పారు. ఐడీ కార్డులు చూసి మరీ చంపేశారని అన్నారు. హిందువులనే టార్గెట్ చేసినప్పటికీ వారిని కాపాడేందుకు స్థానికుడు, గుర్రం నడుపుతూ జీవించే సయ్యద్ ఆదిల్ హుస్సేన్ తన ప్రాణాలను అడ్డుపెట్టాడు. వారిని కాపాడే ప్రయత్నం చేయడంతో ఉగ్రవాదులు అతడిని సైతం హతమార్చారు. ఆదిల్ చనిపోవడంతో అతడి కుటుంబం రోడ్డున పడింది. తమ కుటుంబాన్ని పోశించేది ఆదిల్ అని అతడి తల్లి కన్నీళ్లు పెట్టుకుంది. అయితే ఇదే ఉగ్రదాడిలో మరో ఆదిల్ కూడా ఉన్నాడు. ఉగ్రమూకలో అతడు కూడా ఒకరు. అతడి పూర్తి పేరు ఆదిల్ హుస్సేన్ తోకర్ కాగా లష్కరే తోయిబాలో శిక్షణ తీసుకుని ఉగ్రవాదిగా మారాడు. 2018లో ఆదిల్ హుస్సేన్ తోకర్ కశ్మీర్ నుండి పాకిస్థాన్ వెళ్లి ఆయుదాల శిక్షణ తీసుకున్నాడని ఇంటిలిజెన్స్ అధికారులు చెబుతున్నారు. తరవాత మళ్లీ కశ్మీర్ కు తిరిగి వచ్చి టూరిస్ట్ గైడ్‌లా నటించినట్టు తెలిపారు. పహల్గామ్ దాడిలో ఆదిల్ హుస్సేన్ తోకర్ కీలకంగా వ్యవహరించినట్టు గుర్తించారు. స్థానికుడు కావడంలో ఉగ్రవాదులు చొరబడేందుకు ప్లాన్ వేయడంతో పాటూ స్థానికుల నివాసాల్లో వారు బస చేసేందుకు ఏర్పాట్లు చేసినట్టు ఇంటిలిజెన్స్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఉగ్రవాది ఆదిల్ కోసం ఆర్మీ సెర్చ్ ఆపరేషన్ చేస్తోంది. ఏ క్షణమైనా అతడిని ఆర్మీ అంతం చేసే అవకాశం ఉంది. ఇక ఒకే ఘటనలో ఒకరు రక్తం పారిస్తే మరొకరు పర్యాటకుల ప్రాణాలు కాపాడేందుకు రక్తాన్ని దారపోయడంతో ఇద్దరి ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

# నీళ్లు ఆపుతే మోడీ శ్వాస ఆపేస్తాం..హాఫీజ్ పాత వీడియో వైరల్



ఈ కబురు: కశ్మీర్‌లో ఉగ్రదాడి తరవాత ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఉగ్రవాదానికి పాక్ మద్దతు ఉందన్న నేపథ్యంలో ఆ దేశంపై భారత్ ఆంక్షలు విధించింది. పాకిస్థానీలు భారత్ ను విడిచి వెళ్లిపోవాలని ప్రధాని మోడీ ప్రకటించారు. అదే విధంగా సింధూ నది జలాలపై కూడా ఆంక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. ఆ నదీ జలాలను పాకిస్థాన్ వెళ్లనివ్వం అని చెప్పారు. ఈ నేపథ్యంలో లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ మోడీకి వార్నింగ్ ఇచ్చిన వీడియోను ఇప్పుడు వైరల్ చేస్తున్నారు.మీరు పాకిస్థాన్ కు నీళ్లు ఆపుతారా.. మీరు డ్యాములు కట్టి నీళ్లు ఆపుతే మేం మీ శ్వాసం ఆపేస్తాం, ఆ నదుల్లో మీ రక్తం పారుతుంది.. అంటూ వార్నింగ్ ఇచ్చారు. హాఫీజ్ గతంలో మోడీపై ఈ వ్యాఖ్యలు చేసినప్పటికీ ప్రస్తుతం పాకిస్థానీలను రెచ్చగొట్టడం కోసం వైరల్ చేస్తున్నారు. మరోవైపు ఇండియా పాక్ మధ్య యుద్ధవాతావరణం కనిపిస్తోంది. పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడితే భారత్ తిప్పికొట్టేందుకు సిద్ధమవుతోంది

# అమెరికా కోసమే చెత్త పనులన్నీ చేశాం.. ఉగ్రవాదులకు శిక్షణను అంగీకరించిన పాక్..!

ఈ కబురు: తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ కు గట్టి షాక్ తగిలింది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది నీచ బుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'స్కై న్యూస్' మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ''ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటీ?'' అని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. ''అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేది'' అని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు.

**నియంత్రణ రేఖకు పాక్ సైనికులు..**

మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ సరిహద్దులతో పాటు బలోచిస్థాన్‌లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అటు జవాన్ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసినట్లు సమాచారం. కొత్త సెలవులను ఆమోదించొద్దని కార్ప్స్ కమాండర్లను ఆదేశించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక ''ది రెసిస్టెన్స్ ఫ్రంట్' హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది.





ధర ఎక్కువైనా అస్సలు తగ్గని జనం:

## ఒకేరోజు 52 కార్ల డెలివరీ

**చైనీస్ ఎలక్ట్రిక్ ఆటోమోటివ్ దిగ్గజం 'బీవైడీ' (బిల్డ్ యువర్ డ్రీమ్స్) ఇటీవల ఇండియన్ మార్కెట్లో 'సీలియన్ 7' లాంచ్ చేసింది. కంపెనీ ఈ కారును లాంచ్ చేసినప్పటి నుంచి కొనుగోలుదారులు దీనిని ఇష్టపడి కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల ఒకే రోజు 52 కార్లను డెలివరీ చేసి.. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్‌ను సాధించినట్లు ప్రకటించింది.**

గతంలో చాలా కంపెనీ వందలాది వాహనాలను డెలివరీ చేశాయి. కానీ బీవైడీ కంపెనీ డెలివరీ చేసిన కారు ధరలు ధర రూ. 48.9 లక్షల నుంచి రూ. 54.9 లక్షలు మధ్య ఉన్నాయి. ఇంత ఖరీదైన కార్లను 52 డెలివరీ చేయడం బహుశా ఇదే మొదటిసారి. ఈ కారణంగానే కంపెనీ అమ్మకాల్లో అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. సీలియన్ 7 ఎలక్ట్రిక్ కార్ల డెలివరీకి సంబంధించిన ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నాయి.

బీవైడీ సీలియన్ 7 ఎలక్ట్రిక్ కారు ప్రీమియం, పర్ఫామెన్స్ అనే రెండు వేరియంట్లలో లభిస్తుంది. ప్రీమియం వేరియంట్ ఒకే ఎలక్ట్రిక్ మోటారుతో 308 Bhp పవర్, 380 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తే.. పర్ఫార్మెన్స్ వేరియంట్ డ్యూయల్ మోటార్ సెటప్ ద్వారా 523 Bhp పవర్, 690 Nm టార్క్ అందిస్తుంది. ఈ రెండూ 82.56 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ ద్వారా వరుసగా 567 కిమీ, 542 కిమీ రేంజ్ అందిస్తాయి. మంచి డిజైన్, అత్యాధునిక ఫీచర్స్ కలిగిన ఈ కారు సేఫ్టీలో 5 స్టార్ రేటింగ్ పొందింది.

# ప్రముఖ టెక్ కంపెనీల త్రైమాసిక ఫలితాలు ఇలా..

**టెక్ మహీంద్రా లాభం జూమ్**

**ముంబై:** సాఫ్ట్‌వేర్ సేవల దేశీ దిగ్గజం టెక్ మహీంద్రా గతేడాది (2024-25) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 77 శాతం జంప్‌చేసి రూ. 1,167 కోట్లను తాకింది. మార్జిన్లు 3.5 శాతం మెరుగుపడటం ఇందుకు సహకరించింది. అంతక్రితం ఏడాది(2023-24) ఇదే కాలంలో కేవలం రూ. 661 కోట్లు ఆర్జించింది. ఈ కాలంలో 79.8 కోట్ల డాలర్ల(రూ. 6,800 కోట్లు) విలువైన ఆర్డర్లు కొత్తగా పొందింది. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి 42 శాతం అధికంగా 2.7 బిలియన్ డాలర్ల(సుమారు రూ. 27,000 కోట్లు) విలువైన డాలర్లు సాధించినట్లు కంపెనీ సీఈవో, ఎండీ మోహిత్ జోషీ తెలియజేశారు. చివరి త్రైమాసిక ఆర్డర్లలో 60 శాతం వృద్ధిని అందుకున్నట్లు వెల్లడించారు. వాటాదారులకు షేరుకి రూ. 30 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. కాగా.. మొత్తం ఆదాయం రూ. 12,871 కోట్ల నుంచి రూ. 13,384 కోట్లకు బలపడింది. పూర్తి ఏడాదికి నికర లాభం 80 శాతం ఎగసి రూ. 4,251 కోట్లను అధిగమించింది. 2023-24లో రూ. 2,358 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం 2 శాతం మెరుగై రూ. 52,988 కోట్లను తాకింది. కంపెనీ మొత్తం సిబ్బంది సంఖ్య 3,276 తగ్గి 1,48,731కు చేరింది. 2025 మార్చి31కల్లా చేతిలో నగదు, తత్సమాన నిల్వలు 89.6 కోట్ల డాలర్లకు చేరినట్లు కంపెనీ వెల్లడించింది.




**సైయెంట్ డివిడెండ్ రూ. 14**

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఇంజినీరింగ్, టెక్నాలజీ సొల్యూషన్స్ సంస్థ సైయెంట్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ. 186 కోట్ల లాభం ప్రకటించింది. క్రితం క్యూ4లో ఇది రూ. 197 కోట్లు. ఆదాయం రూ. 1,861 కోట్ల నుంచి రూ. 1,909 కోట్లకు చేరింది. 2024-25కి గాను రూ. 5 ముఖ విలువ చేసే ఒక్కో షేరుపై కంపెనీ రూ.14 తుది డివిడెండ్ ప్రకటించింది. డీఈటీ వ్యాపార విభాగంలో సుమారు 371 కోట్ల డాలర్ల విలువ చేసే 24 భారీ కాంట్రాక్టులు దక్కించుకున్నట్లు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ కృష్ణ బోదనపు తెలిపారు. కొత్తగా సెమీకండక్టర్ అనుబంధ సంస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇది ప్రధానంగా ఏఐ ఆధారిత టెక్నాలజీ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెడుతుందని తెలిపారు. ఇక డీఈటీ (డిజిటల్, ఇంజినీరింగ్, టెక్నాలజీ) విభాగం టెక్నాలజీ సర్వీసులు, ఇంజినీరింగ్ కార్యకలాపాలపై, డీఎల్ఎం వ్యాపార విభాగం ఇంజినీరింగ్ ఆధారిత ప్రోడక్ట్ తయారీపై ఫోకస్ పెడుతుందని వివరించారు. డిమాండ్‌పరంగా ప్రతికూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ తాము మెరుగైన పనితీరు కనపర్చినట్లు చెప్పారు. సమీప భవిష్యత్తులో కొంత అనిశ్చితి నెలకొన్నా సవాళ్లను అధిగమించేందుకు కస్టమర్లతో కలిసి పని చేస్తున్నట్లు కృష్ణ చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధం వరకు ఈ పరిస్థితి కొనసాగవచ్చన్నారు.

**పెర్సిస్టెంట్ సిస్టమ్స్ లాభం అప్ క్యూ4లో రూ.396 కోట్లు**

సాఫ్ట్‌వేర్ సేవల దేశీ దిగ్గజం పెర్సిస్టెంట్ సిస్టమ్స్ గతేడాది(2024–25) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో నికర లాభం 25 శాతం జంప్‌చేసి రూ. 396 కోట్లను తాకింది. అంతక్రితం ఏడాది(2023–24) ఇదే కాలంలో రూ. 315 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 25 శాతం ఎగసి రూ. 3,242 కోట్లకు చేరింది. అంతక్రితం క్యూ4లో రూ. 2,591 కోట్ల టర్నోవర్ అందుకుంది. నిర్వహణ లాభ మార్జిన్లు 14.5 శాతం నుంచి 15.6 శాతానికి బలపడ్డాయి. అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26)లో 2 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సాధించగలమని భావిస్తున్నట్లు కంపెనీ సీఎఫ్‌వో వినీత్ టి. పేర్కొన్నారు. ఈ కాలంలో 51.75 కోట్ల డాలర్ల విలువైన కొత్త డీల్స్ కుదుర్చుకుంది. కంపెనీ 700 మంది ఉద్యోగులను జత కలుపుకోవడంతో మొత్తం సిబ్బంది సంఖ్య 24,594కు చేరింది.



లాభాలకు చెక్..


## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

శుక్రవారం ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ ముగిసే సమయానికి భారీ నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ 588.90 పాయింట్లు లేదా 0.74 శాతం నష్టంతో 79,212.53 వద్ద, నిఫ్టీ 207.35 పాయింట్లు లేదా 0.86 శాతం నష్టంతో.. 24,039.35 వద్ద నిలిచాయి. లక్ష్మీ ఫైనాన్స్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్, కారారో ఇండియా, బటర్‌ఫ్లై గాంధీమతి అప్లయెన్స్, మనక్సియా స్టీల్స్, కంట్రీ కాండోస్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో నిలువగా.. కాంట్రాక్టర్స్, వెంచర్స్, భండారీ హోజియరీ ఎక్స్‌పోర్ట్స్, మైండ్‌టెక్ (ఇండియా), మాగ్నమ్ వెంచర్స్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో ఉన్నాయి.

# ఇక అమెరికాలో 'మేక్ ఇన్ ఇండియా' ఐఫోన్లే.. తయారీ మొత్తం భారత్‌లోనే..!

**వచ్చే ఏడాది కల్లా అమెరికాలో విక్రయించే ఐఫోన్ల తయారీ మొత్తం భారత్‌లోనే చేపట్టాలని దిగ్గజ సంస్థ యాపిల్ వ్యూహ రచన చేస్తున్నట్లు తెలుస్తోంది.**

అమెరికా, చైనా భారీ స్థాయిలో పరస్పర సుంకాలు విధించుకోవడంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం రాజుకుంది. ఈ క్రమంలోనే టారిఫ్‌ల నుంచి తప్పించుకునేందుకు దిగ్గజ సంస్థ యాపిల్ ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతోంది. ఇందులో భాగంగానే అమెరికా మార్కెట్లో విక్రయించే ఐఫోన్ల తయారీ మొత్తాన్ని భారత్ కు తరలించాలని కంపెనీ యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.



2026 నాటికి అమెరికా మార్కెట్ కోసం ఐఫోన్ల తయారీ ప్రక్రియ మొత్తం భారత్ కేంద్రంగానే జరిగేలా యాపిల్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సదరు కథనాల సారాంశం. ఇప్పటివరకు అమెరికా వెలుపల తయారు చేస్తున్న ఐఫోన్లలో భారత్ వాటా 14% కాగా.. దాదాపు 80 శాతం ఐఫోన్లు చైనాలోనే తయారవుతున్నాయి. ఇప్పుడు సుంకాల నేపథ్యంలో యాపిల్‌పై అదనపు భారం పడనుంది. చైనా నుంచి అమెరికాలో దిగుమతి చేసుకుంటే, 145% పన్ను కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో చైనా, భారత్‌లో తయారు చేసే ఐఫోన్ల ధరల మధ్య అమెరికా విపణిలో భారీ వ్యత్యాసం ఉంటోంది. ఈ క్రమంలోనే తయారీని భారత్‌కు మార్చాలని యాపిల్ యోచిస్తోంది. అదే జరిగితే.. ఇక అగ్రరాజ్య మార్కెట్‌లో 'మేక్ ఇన్ ఇండియా' ఐఫోన్లే కన్పిస్తాయి.

**అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ తొలిసారి ఎన్నికైనప్పుడే చైనాతో వాణిజ్య విరోధం మొదలైంది. ఫలితంగా బలమైన ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా మరో దేశాన్ని ఎంచుకోవాలని యాపిల్ సహా పలు బహుళజాతి సంస్థలు భావించాయి. అదే సమయంలో స్మార్ట్‌ఫోన్లపై తయారీ ఆధారిత ప్రోత్సాహకాలు కల్పిస్తామని 2020లో భారత ప్రభుత్వం ప్రకటించింది. దీంతో యాపిల్ మనదేశంలో ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను ప్రారంభించింది. గత ఆర్థిక సంవత్సరంలో యాపిల్ 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను భారత్‌లో తయారు చేసింది. ఇందులో 18 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను సంస్థ ఇతర దేశాలకు ఎగుమతి చేసింది.**

రష్యాతోనే క్రిమియా..!

## ట్రంప్ కీలక వ్యాఖ్యలు

**క్రిమియా రష్యాతోనే ఉంటుందని.. ఈ విషయాన్ని జెలెన్‌స్కీ అర్థం చేసుకుంటారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.**



**ఈ కబురు:** ఉక్రెయిన్‌రష్యా యుద్ధానికి ముగింపు పలకాలని ఆకాంక్షిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ .. ఆ రెండు దేశాలు చర్చలు జరిపేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. క్రిమియా రష్యాతోనే ఉంటుందని స్పష్టం చేశారు.

"క్రిమియాలో అత్యధికంగా రష్యన్ భాష మాట్లాడతారు. ఎంతో కాలంగా సబ్‌మెరైన్లను రష్యా అక్కడ మోహరించింది. ట్రంప్ కాలంలో కాదు.. ఒబామా హయాంలోనే ఇదంతా జరిగింది. ఆ ప్రాంతం రష్యాతో ఉన్న విషయాన్ని జెలెన్‌స్కీ సహా ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుంటారు" అని టైమ్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలను అడ్డుకుంటూ జెలెన్‌స్కీ యుద్ధాన్ని పొడిగిస్తున్నారని ఆరోపించారు.

దక్షిణ ఉక్రెయిన్‌లో నల్ల సముద్రం వెంబడి ఉన్న క్రిమియా .. వ్యూహాత్మక ప్రాంతం. 2014లో రష్యా దానిని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇదే అంశంపై మాట్లాడిన ట్రంప్.. క్రిమియా రష్యాతోనే ఉంటుందని చెప్పారు. అయితే, ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. ఇది సరైన సమయం కాదన్నారు. వారానికి ఐదు వేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని పుతిన్ కు సూచించారు.

మరోవైపు యుద్ధం ముగింపు కోసం చర్చలు జరిపేందుకు ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ మాస్కోకు వెళ్లారు. పుతిన్‌తో ఆయన భేటీ అయ్యే అవకాశాలున్నాయి. ఈ పరిణామాలపై రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ స్పందిస్తూ.. యుద్ధానికి ముగింపు పలికేలా అమెరికాతో ఒప్పందం చేసుకోవడానికి మాస్కో సిద్ధంగా ఉందన్నారు. కొన్ని అంశాలు పరిష్కారం కావాల్సి ఉందన్న ఆయన.. అమెరికా అధ్యక్షుడు సరైన మార్గంలో ఆలోచించడం వల్లే ప్రస్తుతం ఈ చర్చలు సరైన దిశలో ముందుకెళ్తున్నాయని చెప్పారు.

# రూ.లక్ష చేరువలో పసిడి! తులం ఎంతంటే..



**సేఫ్ అసెట్‌గా భావించే బంగారం పెట్టుబడులను ఇటీవల కాలంలో ఈక్విటీల్లోకి మళ్లిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం స్టాక్ మార్కెట్లు భారీగా ఒడిదొడుకులకు లోనవుతున్న నేపథ్యంలో కొన్ని స్టాక్‌లు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. దాంతో చాలా మంది బంగారంలోని పెట్టుబడులను ఈక్వీటీలకు మళ్లిస్తున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిన్నటి ధరతో పోలిస్తే శుక్రవారం బంగారం ధర తగ్గిపోయింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం.**



హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.90,050 (22 క్యారెట్స్), రూ.98,240 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. గురువారం ధరలతో పోలిస్తే ఈ రోజు బంగారం ధర స్థిరంగా ఉంది. చెన్నైలో శుక్రవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు వరుసగా రూ.90,050 రూ.98,240కు చేరింది.



దేశ రాజధాని నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే స్థిరంగా ఉంది. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధర రూ.90,200కు కాగా.. 24 క్యారెట్ల ధర రూ.98,340 వద్దకు చేరింది. బంగారం ధరలు స్థిరంగా ఉన్నట్లే వెండి ధర కూడా ఈ రోజు నిలకడా ఉంది. కేజీ వెండి రేటు రూ.1.10,900కు చేరింది.

# సారంగపాణి జాతకం.. ప్రియదర్శి..
# మోహనకృష్ణ కాంబో నవ్వించిందా?

**ప్రియదర్శి కథానాయకుడిగా ఇంద్రగంటి మోహన్‌కృష్ణ దర్శకత్వంలో రూపొందిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ ఎలా ఉంది? ఎలాంటి వినోదాన్ని పంచింది?**




**సారంగపాణి జాతకం; నటీనటులు: ప్రియదర్శి, రూప కొడువాయూర్, వెన్నెల కిషోర్, శ్రీనివాస్ అవసరాల, తనికెళ్ల భరణి, నరేశ్ తదితరులు; సంగీతం: వివేక్ సాగర్; ఎడిటర్: మార్తాండ్ కే వెంకటేశ్; సినిమాటోగ్రఫీ: పీజీ విందా; నిర్మాత: శివలెంక కృష్ణప్రసాద్; రచన, దర్శకత్వం: మోహనకృష్ణ ఇంద్రగంటి; విడుదల: 25-04-2025**

యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుంబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయా? అసలు సినిమా ఎలా ఉంది?

**కథేంటంటే..**
సారంగపాణి (ప్రియదర్శి) హ్యుందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్లుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది. ఇద్దరికీ వివాహం కూడా నిశ్చయమవుతుంది. ఇంతలో ఓ రోజు పబ్‌లో హస్త సాముద్రికుడైన జిగేశ్వరానంద (అవసరాల శ్రీనివాస్)ని కలుస్తాడు సారంగ. చేయి చూసి భవిష్యత్తులో ఓ మర్డర్ చేస్తావని చెబుతాడు. అసలే జాతకాల్ని అతిగా నమ్మే సారంగ... మర్డర్ భయంతో తన పెళ్లిని వాయిదా వేసుకుంటాడు. జాతకంలో ఎలాగూ ఓ మర్డర్ చేస్తానని ఉంది కాబట్టి... పెళ్లికి ముందే ఆ పనిని పూర్తి చేస్తే తర్వాత తన వైవాహిక జీవితానికి ఏ సమస్యలు రావు కదాని ఓ నిర్ణయానికొస్తాడు. తన చిన్ననాటి మిత్రుడు, తనతోపాటే పనిచేసే చందు (వెన్నెల కిశోర్)తో కలిసి మర్డర్‌కి వ్యూహం పన్నుతారు. వీళ్లు హత్య చేయాలనుకున్న అహోబిల రావు (తనికెళ్ళ భరణి) ఎవరు? అతన్ని హత్య చేశారా లేదా? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

## ఎలా ఉందంటే..

**కథతో నవ్వించే సినిమాలు తెలుగులో వచ్చి చాలా కాలమైంది. కామెడీ అంటే లాజిక్ లేని సన్నివేశాలు, ద్వంద్వార్థాలతో కూడిన సంభాషణలేనేమో.. అలా కాకుండా ప్రేక్షకుల్ని నవ్వించడం కష్టమేమో అన్నట్టుగా ఈ మధ్య సినిమాలు వస్తున్నాయి. అందుకు భిన్నంగా కథ నుంచే స్వచ్ఛమైన వినోదం పుట్టించిన సినిమా ఇది. ఇందులోనూ క్రేజీగా వ్యవహరించే పాత్రలు, సిల్లీగా అనిపించే సన్నివేశాలు ఉన్నా అవన్నీ కథలో భాగంగానే వస్తుంటాయి. అతిగా నమ్మడంతో ఎన్ని అనర్థాలో చెప్పే ఈ కథకి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మార్క్ రచన ప్రధానబలం. నేపథ్యం కొత్తదేమీ కాకపోయినా, కథ, కథనాలు ఊహకందినా సినిమాలో హాస్యంపాళ్లు మాత్రం ఎక్కడా తగ్గవు. అసలైన నవ్వుల ప్రయాణాన్ని షురూ చేయడానికి పది నిమిషాలు సమయం తీసుకున్న దర్శకుడు... ఆ తర్వాత గేర్ మార్చారు. శ్రీనివాస్ అవసరాల రాకతో సినిమా గమనం మారిపోతుంది. జాతకంలో ఉన్న మర్డర్‌ని పెళ్లికి ముందే చేయాలని ప్రియదర్శి, వెన్నెల కిశోర్ ఓ నిర్ణయానికి వచ్చే సన్నివేశాల నుంచి థియేటర్‌లో అసలు సిసలు సందడి మొదలవుతుంది. అక్కడి నుంచి వీళ్లు హత్య చేసేందుకు ఎంచుకునే వ్యక్తులు, అక్కడ వ్యూహాల్ని అమలు చేసేందుకు పడే పాట్లు, ఆ సందర్భంలో పండే హాస్యం సినిమాకి హైలైట్. ముఖ్యంగా బామ్మ ఎపిసోడ్ ఆకట్టుకుంటుంది. ద్వితీయార్థంలో హీరోహీరోయిన్ల మధ్య దూరం పెంచి, ఆ నేపథ్యంలో సంఘర్షణని ఆవిష్కరిస్తారేమో అని ఆశించగా, దర్శకుడు మళ్లీ కామెడీ కోణంలోనే కథని మలుపు తిప్పాడు.**

**ఎవరెలా చేశారంటే...**
సారంగపాణి పాత్రలో ప్రియదర్శి సందడి ఆకట్టుకుంటుంది. కామెడీ సన్నివేశాల్లో మంచి టైమింగ్‌ని ప్రదర్శించారు. కథానాయిక రూప కొడువాయూర్ ప్రాధాన్యమున్న పాత్రలో కనిపిస్తూ, అందంతోనూ నటనతోనూ ఆకట్టుకుంది. వెన్నెల కిశోర్ దాదాపు ప్రతి ఫ్రేమ్‌లోనూ కనిపిస్తారు. హీరో సమానమైన పాత్ర ఆయనది. రాంకీ పాత్రలో వైవా హర్ష ద్వితీయార్ధంలో నవ్వులు పంచుతారు. కథలోని క్రైమ్ కోణం శ్రీనివాస్ అవసరాలది. జిగేశ్వర్‌గా ఆయన నటన సినిమాకి కీలకం. వీకే నరేష్, శ్రీనివాస్ వడ్లమాని, కల్పలత. రూపలక్ష్మి తదితరులు ప్రాధాన్యమున్న పాత్రల్లో కనిపిస్తారు.

సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. వివేక్ సాగర్ స్వరపరిచిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి ప్రధాన బలం. పి.జి.విందా కెమెరా సినిమా నాణ్యతని పెంచింది. ఎడిటింగ్‌తో పాటు ఇతర విభాగాలూ మంచి పనితీరుని కనబరిచాయి. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి కొత్త కథని చెప్పడం కంటే కూడా, ప్రేక్షకులకు బాగా పరిచయమున్న కథ, నేపథ్యాన్ని, పాత్రల్నే రాసుకుని వాటితో కొత్తగా నవ్వించే ప్రయత్నం చేశారు. నిర్మాణం ఉన్నతంగా ఉంది.



# అనుష్క చేతిలో ఏడు సినిమాలు? ప్రభాస్ సినిమాలో కథానాయికగా..!

**అనుష్క శెట్టి .. టాలీవుడ్‌లో ఒకప్పుడు టాప్ హీరోయిన్. పూరీ జగన్నాథ్ డైరెక్షన్‌లో వచ్చిన 'సూపర్' చిత్రంతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. 'విక్రమార్కుడు' మూవీతో ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. దీంతో ఏడాదికి నాలుగైదు సినిమాలు చేసింది. ఈ క్రమంలో వచ్చిన అరుంధతి ఆమెను స్టార్ హీరోయిన్‌గా మార్చింది.**

**ఆ సినిమా కోసం లావైపోయిన అనుష్క**
బిల్లా, వేదం, పంచాక్షరి, ఖలేజా, మిర్చి, బాహుబలి, భాగమతి.. ఇలా అనేక చిత్రాల్లో నటించింది. సైజ్ జీరో సినిమా కోసం బరువు పెరిగింది కూడా! ఆ తర్వాత పెరిగిన బరువును తగ్గించుకునేందుకు అనుష్క నానా తిప్పలు పడింది. 2023లో వచ్చిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి అనే చిత్రంలో చివరిసారిగా కనిపించింది. రెండేళ్లుగా మళ్లీ వెండితెరపై కనిపించలేదు.

**ఏడు సినిమాలు?**
ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో ఘాటి అనే లేడీ ఓరియంటెడ్ ఫిలిం ఉంది. అలాగే మలయాళంలో కథనార్ మూవీ చేస్తోంది. ఇవి రిలీజ్‌కు రెడీ అవుతున్నాయి. అయితే ఈ రెండింటిని కలుపుకుని అనుష్క చేతిలో మొత్తం ఏడు సినిమాలున్నాయంటూ ఫిల్మీదునియాలో ఓ వార్త వైరల్‌గా మారింది. అనుష్క చేతిలో ఏడు సినిమాలున్నాయని.. కాకపోతే వాటి గురించి దర్శకనిర్మాతలెవరూ బయటకు చెప్పొద్దని కోరిందట!

**అందుకే సైలెన్స్**
సినిమా రిలీజ్‌కు ముందు జరిగే ప్రమోషన్స్‌లో మాత్రమే తన పాత్ర గురించి వెల్లడించాలని.. అప్పటిదాకా ఈ విషయాలేవీ బయటకు రాకూడదని నిర్మాతలను ఆదేశించినట్లు సమాచారం. ఆమె సైన్ చేసిన ఏడు ప్రాజెక్టుల్లో తెలుగులో 3, తమిళంలో 2, మలయాళంలో 2 సినిమాలున్నాయని తెలుస్తోంది. అందులో ఒక మూవీలో ప్రభాస్ తో కలిసి నటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఇందులో ఎంత నిజముందని తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చేవరకు ఆగాల్సిందే!

# అలాంటి వాళ్లు కూడా టెర్రరిస్టులతో సమానమే



కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి వల్ల 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఎలాగైనా సరే సదరు ఉగ్రవాదుల్ని చంపాల్సిందే అని ప్రతి ఒక్క భారతీయుడు కోపంతో రగిలిపోతున్నారు. ఇలాంటి సమయంలో ప్రముఖ సింగర్ చిన్మయి వివాదాస్పద పోస్ట్ పెట్టింది. కులం ఆధారంగా తక్కువ చేసి చూసేవాళ్లూ టెర్రరిస్టులతో సమానమని చెప్పుకొచ్చింది.

**ఇంతకీ ఏం జరిగింది?**
దక్షిణాదిలో సింగర్, డబ్బింగ్ ఆర్టిస్టుగా గుర్తింపు తెచ్చుకున్న చిన్మయి.. నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ని పెళ్లి చేసుకుని సంతోషంగా ఉంది.



# మరోసారి లేడీ ఓరియంటెడ్ చిత్రం చేయనున్న సాయిపల్లవి!

**నయనతార, కీర్తి సురేష్ వంటి వారు రెగ్యులర్ కమర్షియల్ చిత్రాల్లో హీరోయిన్లుగా నటిస్తూనే, వీలైనప్పుడల్లా ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్స్ చేస్తున్నారు. కానీ కథానాయిక సాయిపల్లవి మాత్రం ఈ ట్రాక్‌లో కాస్త స్లోగా ఉన్నారనుకోవాలి. హీరోయిన్‌గా బిజీగా ఉంటున్న సాయి పల్లవి 'గార్గి' అనే డిఫరెంట్ ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్స్ చేశారు. 2022లో విడుదలైన ఈ సినిమా తర్వాత మరో లేడీ ఓరియంటెడ్ ఫిల్మ్‌కి సాయి పల్లవి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వలేదు.**

ఆ సమయం ఇప్పుడు ఆసన్నమైందని తెలుస్తోంది. ఓ సీనియర్ రచయిత ఓ పవర్‌ఫుల్ స్టోరీ రెడీ చేశారని, మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్‌కు ఈ కథ నచ్చిందని, ఈ సినిమాలోని మెయిన్ లీడ్ కోసం సాయిపల్లవిని సంప్రదించారనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. మరి... సాయిపల్లవి మరో ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్‌కి గ్రీన్ సిగ్నల్ ఇస్తారా? లెట్స్ వెయిట్ అండ్ సీ. ఇక ప్రస్తుతం హిందీలో 'రామాయణ' చిత్రంతో బిజీగా ఉన్నారు సాయిపల్లవి. అలాగే ఆమె నటించిన హిందీ చిత్రం 'ఏక్ దిన్' (ప్రచారంలో ఉన్న టైటిల్) విడుదలకు సిద్ధమవుతోంది. మరోసారి లేడీ ఓరియంటెడ్ చిత్రం చేయనున్న సాయిపల్లవి!


నయనతార, కీర్తి సురేష్ వంటి వారు రెగ్యులర్ కమర్షియల్ చిత్రాల్లో హీరోయిన్లుగా నటిస్తూనే, వీలైనప్పుడల్లా ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్స్ చేస్తున్నారు. కానీ కథానాయిక సాయిపల్లవి మాత్రం ఈ ట్రాక్‌లో కాస్త స్లోగా ఉన్నారనుకోవాలి. హీరోయిన్‌గా బిజీగా ఉంటున్న సాయి పల్లవి 'గార్గి' అనే డిఫరెంట్ ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్స్ చేశారు. 2022లో విడుదలైన ఈ సినిమా తర్వాత మరో లేడీ ఓరియంటెడ్ ఫిల్మ్‌కి సాయి పల్లవి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వలేదు.

ఆ సమయం ఇప్పుడు ఆసన్నమైందని తెలుస్తోంది. ఓ సీనియర్ రచయిత ఓ పవర్‌ఫుల్ స్టోరీ రెడీ చేశారని, మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్‌కు ఈ కథ నచ్చిందని, ఈ సినిమాలోని మెయిన్ లీడ్ కోసం సాయిపల్లవిని సంప్రదించారనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. మరి... సాయిపల్లవి మరో ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్‌కి గ్రీన్ సిగ్నల్ ఇస్తారా? లెట్స్ వెయిట్ అండ్ సీ. ఇక ప్రస్తుతం హిందీలో 'రామాయణ' చిత్రంతో బిజీగా ఉన్నారు సాయిపల్లవి. అలాగే ఆమె నటించిన హిందీ చిత్రం 'ఏక్ దిన్' (ప్రచారంలో ఉన్న టైటిల్) విడుదలకు సిద్ధమవుతోంది.


# ఉగ్రదాడి.. వారికి క్షమాపణలు చెప్పిన నటి

**ఈనెల 22న పహల్గాంలో జరిగిన దాడిని ఖండిస్తూ హీనా ఖాన్‌పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. తన స్వస్థలం కశ్మీర్‌లో ఉన్న నటి ఈ దాడి తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. దాన్ని ఓ చీకటి రోజుగా అభివర్ణిస్తూ.. భారతదేశంలో ఉండే హిందువులందరికీ క్షమాపణలు చెప్పారు.**

"ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులకు సంతాపం తెలుపుతున్నాను. అది ఓ చీకటి రోజు. కనీసం మానవత్వం లేకుండా ఈ దాడికి పాల్పడ్డారు. తమను తాము ముస్లింలుగా చెప్పి.. ఎదుటి వారిపై కరుణ చూపకుండా కాల్పులు జరిపిన విధానం భయంకరమైనది. దీన్ని ఖండిస్తున్నాను. అలాగే ఓ ముస్లింగా సిగ్గు పడుతున్నాను. భారతదేశంలో ఉన్న హిందువులందరికీ, నా తోటి భారతీయలకు క్షమాపణలు చెబుతున్నాను.

**పహల్గాం ఉగ్రదాడి: 'అబీర్ గులాల్' సినిమా భారత్‌లో బ్యాన్**
ఇది భారత్‌కు ఎంతో క్లిష్ట సమయమని అందరం కలిసి మన దేశానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఇప్పుడు రాజకీయాలు చేయొద్దన్నారు. మతాలు, కులాల కంటే ముందు మనమందరం భారతీయులమని అన్నారు. ప్రస్తుతం హీనాఖాన్ పోస్ట్ వైరల్ అవుతుండగా.. నెటిజన్‌ను ఆమెను ప్రశంసిస్తున్నారు. అందరూ మీలా ఆలోచిస్తే ఎలాంటి అల్లర్లు జరగవని కామెంట్స్ చేస్తున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడి కి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యాటకులను చుట్టుముట్టి.. సమీపం నుంచి వారిపై కాల్పులు జరిపారు.



# పహల్గాం ఎఫెక్ట్..

## ఇక భారత్ పాక్ ఒకే గ్రూప్‌లో తలపడవా?

**నా కుటుంబాన్నీ వదలట్లేదు: పాక్ అథ్లెట్‌కు ఆహ్వానంపై నీరజ్ చోప్రా ఆవేదన పహల్గాం ఘటనకు ముందు జరిగిన విషయాలను ఇప్పుడు ఆపాదిస్తూ విమర్శలు చేయడం సరైంది కాదని భారత జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా పేర్కొన్నాడు.**



పాకిస్థాన్ జావెలిన్ త్రో స్టార్ అర్షద్ నదీమ్‌ను భారత్‌కు ఆహ్వానించడంపై భారత జావెలిన్ హీరో నీరజ్ చోప్రా విమర్శలు ఎదుర్కొంటున్నాడు. పహల్గాం ఘటన నేపథ్యంలో పాక్‌పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. ఇలాంటి సమయంలో పాక్ అథ్లెట్‌ను ఆహ్వానించాల్సిన అవసరం లేదని పలువురు అభిప్రాయపడ్డారు. మే నెలలో బెంగళూరు వేదికగా ఎన్‌సీ క్లాసిక్ జావెలిన్ ఈవెంట్ జరగనుంది. ఈక్రమంలో తనపై వస్తున్న విమర్శలకు నీరజ్ చోప్రా స్పందించాడు. చోప్రా కూడా ఆర్మీకి చెందిన వ్యక్తి కావడం గమనార్హం. ఈసందర్భంగా తన కుటుంబం పైనా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తంచేశాడు.

''సాధారణంగా నేను తక్కువగా మాట్లాడతా. అలాగని తప్పు అని భావించిన వాటికి వ్యతిరేకంగా మాట్లాడను అనే అర్థం కాదు. దేశంపై నా ప్రేమ విషయానికొస్తే ఏమాత్రం వెనకడుగు వేయను. అలాగే నా కుటుంబంపై గౌరవంగా ఉంటా. నీరజ్ చోప్రా క్లాసిక్ ఈవెంట్‌కు అర్షద్ నదీమ్‌ను ఆహ్వానించడంపై చాలామంది నాపై వ్యాఖ్యలు చేశారు. అందులో చాలావరకు అసభ్యకరమైనవి ఉన్నాయి. వారు నా కుటుంబాన్ని కూడా వదల్లేదు. నేను అథ్లెట్‌గానే అర్షద్‌ను ఆహ్వానించాను తప్ప, ఇందులో మరే ఉద్దేశం లేదు. ఎన్‌సీ క్లాసిక్ లక్ష్యం అత్యుత్తమ అథ్లెట్లను భారత్‌కు తెప్పించడమే. ప్రపంచవ్యాప్త క్రీడా కార్యక్రమాలను నిర్వహించగలమని చెప్పేందుకే. ఇదంతా సోమవారానికి ముందే జరిగింది. పహల్గాంలో ఉగ్రదాడికి ముందే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాం. ఆ తర్వాత 48 గంటల్లో చాలా మార్పులు జరిగాయి. అర్షద్ ఎన్‌సీ క్లాసిక్‌కు హాజరుకావడమనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఎప్పుడైనా నా దేశ ప్రయోజనమే నా మొదటి ప్రాధాన్యం. ఈ ఘటనలో నా దేశ ప్రజలను పోగొట్టుకున్నా. వారి కుటుంబాలకు మద్దతుగా నిలుస్తా. పహల్గాం విషయంలో నాకు బాధతో పాటు కోపమూ ఉంది.''

''భారత్ గర్వపడేలా ఎన్నోఏళ్లుగా కష్టపడ్డా. అయినా దేశంపై నా చిత్తశుద్ధిని ప్రశ్నించడం బాధగా అనిపించింది. నన్ను, నా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేసిన వారికి సమాధానం ఇచ్చేందుకే ఈ వివరణ ఇస్తున్నా. మనమంతా సాధారణ ప్రజలం. అనవసరమైన అపోహలను సృష్టించొద్దు. కొన్ని మీడియాల్లోను తప్పుడు కథనాలు ప్రసారం చేశారు. నేను దీని గురించి మాట్లాడలేదు కాబట్టే క్రియేట్ చేసినట్లు ఉన్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను ఎలా మార్చుకుంటారో కూడా అర్థం కావడం లేదు. గతంలో నా తల్లి అమాయకంగా అన్న మాటలను ప్రశంసించారు. ఇప్పుడు అదే పబ్లిక్ నన్ను టార్గెట్ చేయడం బాధాకరం. ఎక్కడికి వెళ్లినా భారత్‌ను ప్రతిఒక్కరూ గుర్తు చేసుకోవాలని కష్టపడతా. సరైన కారణాలతో విమర్శలు చేస్తే గౌరవంగా ఉంటుంది. జై హింద్'' అని నీరజ్ సుదీర్ఘమైన పోస్టును పెట్టాడు.





## 200 మీటర్లలో అనిమేశ్ జాతీయ రికార్డు

**జాతీయ ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్‌లో ఒడిశా స్ప్రింటర్ అనిమేశ్ కుజుర్ సత్తా చాటాడు. పురుషుల 200 మీటర్ల పరుగులో అతడు 20.40 సెకన్లలో లక్ష్యాన్ని చేరి బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు.**

**అనిమేశ్**

కోచి: జాతీయ ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్‌లో ఒడిశా స్ప్రింటర్ అనిమేశ్ కుజుర్ సత్తా చాటాడు. పురుషుల 200 మీటర్ల పరుగులో అతడు 20.40 సెకన్లలో లక్ష్యాన్ని చేరి బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ క్రమంలో 2022లో అమ్లాన్ బోర్గొహెయిన్ (20.52 సెకన్లు) సృష్టించిన జాతీయ రికార్డును అధిగమించాడు. ఈ ఏడాది 200 మీటర్ల పరుగులో ఆసియాలో అనిమేశ్‌దే ఉత్తమ టైమింగ్. ఈ రేసులో రాహుల్ కుమార్ (తమిళనాడు, 20.85 సె) రజతం, మణికంఠ (కర్ణాటక, 20.91 సె) కాంస్యం గెలుచుకున్నారు. 21 ఏళ్ల అనిమేశ్.. ఈ ఏడాది ఉత్తరాఖండ్ జాతీయ క్రీడల్లో 20.58 సెకన్లలో 200 మీటర్ల రేసు పూర్తి చేసి పసిడి నెగ్గాడు. తర్వాత చెన్నైలో జరిగిన ఇండియన్ ఓపెన్ అథ్లెటిక్స్‌లోనూ (20.63 సె) స్వర్ణంతో మెరిశాడు. పురుషుల ట్రిపుల్‌జంప్‌లో ప్రవీణ్ చిత్రవేల్ (17.37 మీ) అగ్రస్థానంలో నిలిచాడు. అతడు తన పేరిటే ఉన్న 17.22 మీటర్ల రికార్డును సవరించాడు. మహిళల హైజంప్‌లో శైలిసింగ్ (6.64 మీ) పసిడి నెగ్గింది. 2002లో అంజు జార్జి (6.59 మీ) సృష్టించిన మీట్ రికార్డును శైలి అధిగమించింది.

**'లక్ష్య' నిత్యకు రెండో స్వర్ణం**

**నిత్య**

**కొచ్చి:** సీఎస్ఆర్ కార్యక్రమం 'లక్ష్య' క్రీడాకారిణి నిత్య గంధె (తెలంగాణ) మరోసారి సత్తాచాటింది. జాతీయ సీనియర్ ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రెండో స్వర్ణ పతకంతో మెరిసింది. గురువారం జరిగిన మహిళల 200 మీటర్ల పరుగును 23.68 సెకన్లలో ముగించిన నిత్య అగ్రస్థానం సాధించింది. ఇదే టోర్నీలో 100 మీ పరుగులోనూ నిత్య బంగారు పతకం గెలుచుకుంది.

**కార్పొరేట్ నిధులతో సీఓఈ కేంద్రాలు: మాండవీయ**

దిల్లీ: కార్పొరేట్ నిధులతో ప్రతి క్రీడలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న ప్రణాళికతో ఉన్నట్లు కేంద్ర క్రీడల మంత్రి మాన్‌సుఖ్ మాండవీయ అన్నారు. వచ్చే పదేళ్లలో క్రీడారంగాన్ని బలోపేతం చేయడం ద్వారా 2036 ఒలింపిక్ క్రీడల బిడ్‌కు మరింత మద్దతు అందిస్తామని మాండవీయ తెలిపారు. ''రానున్న పదేళ్లలో ప్రతి క్రీడలో ఒలింపిక్ సెంటర్ లేదా సీఓఈ నిర్మించడమే నా లక్ష్యం. దేశంలో ప్రతిభకు కొదవ లేదు. జపాన్, ఆస్ట్రేలియా, అమెరికా, ఐరోపా దేశాల నమూనాలను అర్థం చేసుకోడానికి ప్రయత్నించా. మనకంటే చిన్న దేశాలు ఒలింపిక్స్‌లో ఎక్కువ పతకాలు సాధిస్తున్నాయి'' అన్నాడు. తన ప్రణాళికపై మాట్లాడుతూ.. ''ఒక ఒలింపిక్ సెంటర్‌కు ఒక కార్పొరేట్ సంస్థ నిధులు సమకూరుస్తుంది. అగ్రశ్రేణి క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ, వసతులు అందిస్తుంది. ఇది ఉమ్మడి ప్రయత్నం. ఒక్కో సమాఖ్యతో ఒక్కో కార్పొరేట్ సంస్థ చేతులు కలుపుతుంది. క్రీడా సమాఖ్యలు, మంత్రిత్వ శాఖ సమన్వయంతో కలిసి పనిచేయాలి'' అని మాండవీయ పేర్కొన్నారు.

**ప్రజ్ఞానంద సత్తా చాటేనా!**

వార్సా (పోలెండ్): స్టార్ చెస్ ప్లేయర్ ప్రజ్ఞానందకు పరీక్ష. శనివారం ఆరంభమయ్యే సూపర్‌బెట్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నమెంట్లో ఈ భారత కుర్రాడు బరిలో దిగుతున్నాడు. టాప్ ఆటగాళ్లు పోటీపడుతున్న ఈ టోర్నీలో ప్రజ్ఞానంద ఎలా ఆడతాడనేది ఆసక్తికరం. ఈ ఏడాది గుకేశ్‌ను ఓడించి టాటా స్టీల్ చెస్ టోర్నీ నెగ్గిన ప్రజ్ఞానందను తక్కువ అంచనా వేయలేం. మరో భారత ప్లేయర్ అరవింద్ చిదంబరంతో పాటు లెవోన్ అరోనియన్ (ఆర్మేనియా), వెస్లిన్ తొపలోవ్ (బల్గేరియా), జాన్ డుడా (పోలెండ్), అలీరెజా ఫిరౌజా (ఇరాన్), లాగ్రెవ్ (ఫ్రాన్స్) కూడా పోటీలో ఉన్నారు. క్లాసికల్ ఫార్మాట్‌పై ఆసక్తి తగ్గిందని గతంలోనే చెప్పిన ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్.. కొన్నాళ్లుగా ఈ ఫార్మాట్‌కు దూరంగా ఉన్నాడు. ఈ టోర్నీలోనూ అతడు బరిలో దిగట్లేదు. ప్రస్తుతం ఫ్రీస్టైల్ చెస్‌లో ఆడుతున్న కార్ల్‌సన్.. తానాడిన గత రెండు టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

**సెమీస్‌లో మరో అయిదుగురు భారత బాక్సర్లు**

**అమ్మాన్ (జోర్డాన్):** ఆసియా అండర్15 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్‌లో మరో అయిదుగురు భారతీయులు సెమీఫైనల్స్‌లో ప్రవేశించారు. పురుషుల విభాగంలో బుధవారం నెల్సన్ (55 కిలోలు), అభిజీత్ (61 కిలోలు), లక్ష్య ఫొగాత్ (64 కిలోలు) క్వార్టర్స్‌లో గెలిచి ముందంజ వేశారు. మహిళల క్వార్టర్స్‌లో ప్రిన్సీ (52 కిలోలు), సమృద్ధి (55 కిలోలు) విజయం సాధించారు. మంగళవారం ఆరుగురు భారత బాక్సర్లు ఈ టోర్నీలో సెమీఫైనల్లో ప్రవేశించారు.

# కీలక మ్యాచ్‌లో తడబడ్డ చెన్నై..

# హైదరాబాద్‌కు మూడో విజయం

**చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది.**

**చెన్నై:** ఐపీఎల్ 18లో భాగంగా కీలక మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించింది. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత హైదరాబాద్ బౌలర్లు విజృంభించడంతో సీఎస్కే 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులో డేవాల్డ్ బ్రెవిస్ (42) టాప్ స్కోరర్. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇషాన్ కిషన్ (44: 34 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్స్), కమిందు మెండిస్ (32*: 22 బంతుల్లో 3 ఫోర్లు), నితీశ్ కుమార్ రెడ్డి (19*: 13 బంతుల్లో 2 ఫోర్లు) రాణించారు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ 2, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, రవీంద్ర జడేజా ఒక్కో వికెట్ తీశారు.



చెపాక్‌లో చెన్నైపై హైదరాబాద్ నెగ్గడం ఇదే తొలిసారి. ఈ విజయంతో హైదరాబాద్ తన ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా నిలుపుకుంది. హైదరాబాద్‌కు ఇది మూడో విజయం. ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ఎస్ఆర్‌హెచ్ మిగతా అన్ని మ్యాచ్‌ల్లో విజయం సాధించాలి. మరోవైపు చెన్నైకిది ఏడో ఓటమి. 9 మ్యాచ్‌ల్లో ఆజట్టు ఏడింట్లో ఓడింది. మిగతా అన్ని మ్యాచ్‌ల్లో గెలిచినా ఆ జట్టుకు ప్లే ఆఫ్స్ అవకాశాలు నామమాత్రమే. దీంతో సీఎస్కే దాదాపు టోర్నీ నుంచి నిష్క్రమించినట్లే.

**చెలరేగిన హైదరాబాద్ బౌలర్లు..**

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్కేకు ఇన్నింగ్స్ తొలి బంతికే షాక్ తగిలింది. షమీ బౌలింగ్‌లో షేక్ రషీద్ అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చి డకౌట్‌గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ ఆయుశ్ మాత్రే (30: 19 బంతుల్లో 6 ఫోర్లు) దూకుడుగా ఆడాడు. ఎడాపెడా ఫోర్లు బాదాడు. నాలుగో ఓవర్లలో హర్షల్ పటేల్ బౌలింగ్‌లో సామ్ కరన్ (9) అనికేత్ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. స్వల్పతేడాతో అయుశ్ మాత్రేను కమిన్స్ ఔట్ చేశాడు. దీంతో 47 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి చెన్నై కష్టాల్లో పడింది. ఈ క్రమంలో జడేజా (21)తో కలిసి బ్రెవిస్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. 74 పరుగుల వద్ద జడేజా ఔటైనప్పటికీ బ్రెవిస్ సిక్స్‌లతో ఇన్నింగ్స్‌కు ఊపుతెచ్చాడు. అయితే హర్షల్‌పటేల్ బౌలింగ్‌లో కమిందు మెండిస్ అద్భుతంగా క్యాచ్ బ్రెవిస్ వెనుదిరిగాడు. దీంతో సీఎస్కే 114 పరుగుల వద్ద ఐదో వికెట్ కోల్పోయింది. అనంతరం హైదరాబాద్ బౌలర్లు క్రమంగా వికెట్లు తీశారు. దీంతో 19.5 ఓవర్లలో చెన్నై ఆలౌట్ అయింది. దీపక్ హుడా (22), శివమ్ దూబె (12), ధోనీ (6) భారీ స్కోర్ చేయలేకపోయారు.

# ఆ 25 పరుగులే అప్పుడు ఓడించాయి..

# ఇప్పుడు గెలిపించాయి: విరాట్

**రాజస్థాన్‌కు మరో ఓటమి.. బెంగళూరుకు సొంత మైదానంలో తొలి విజయం వరించింది. పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది.**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కు తొలి విజయం. అదేంటి ఇప్పటికే గెలిచి పాయింట్ల పట్టికలో టాప్ 4లో కొనసాగుతుంది కదా? అనే అనుమానం రాకమానదు. అయితే, ఈ మొదటి విజయం ఐపీఎల్ 2025 సీజన్‌లో హోం గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియం వేదికగా కావడం గమనార్హం. ఇక్కడ ఆడిన తొలి మూడు మ్యాచుల్లో ఆర్సీబీకి ఓటమి తప్పలేదు. బయటి వేదికల్లో ఐదు విజయాలు సాధించినా.. సొంత మైదానంలో గెలవకపోవడం లోటుగా కనిపించింది. ఇప్పుడు రాజస్థాన్‌ను చివరి ఓవర్‌లో చిత్తు చేసి బెంగళూరు సూపర్ విక్టరీ సాధించింది. దీంతో ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత తేలిక చేసుకుంది. మ్యాచ్ విజయంపై విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ 70 పరుగులు చేశాడు.

**చిన్నస్వామిలో చిందేశారు**

''మా ప్రణాళిక చాలా సింపుల్. ఒక బ్యాటర్ క్రీజ్‌లో పాతుకుపోతే.. మిగిలిన బ్యాటర్లు దూకుడుగా ఆడేయాలి. నేను ఆ బాధ్యత తీసుకున్నా. ఈ పిచ్ ఎలా స్పందిస్తుందో నాకు తెలుసు. దేవదత్ ఎటాకింగ్ ఆడేశాడు. ఆరంభంలో ఫిల్ సాల్ట్ ఇలా పరుగులు రాబట్టాడు. త్వరగా వికెట్లను కోల్పోయిన సందర్భాల్లోనూ ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించేందుకు తర్వాత బ్యాటర్లు సిద్ధంగా ఉన్నారు. తొలి నాలుగు ఓవర్లలో పేస్ బౌన్స్ ఎక్కువగా ఉంటుంది. గత మూడు మ్యాచుల్లో కొత్త బంతిని షాట్లు కొట్టేందుకు అధికంగా ప్రయత్నించామని అనిపించింది. ఈసారి మాత్రం బంతిని సరిగ్గా అంచనా వేసి ఖాళీలు చూసి పంపించాం. బౌండరీలు రాబడుతూ ఉంటే ప్రత్యర్థిపై ఒత్తిడి పెరుగుతూనే ఉంటుంది. ఒక దశలో 200+ స్కోరు సరిపోతుందని అనుకున్నా. కానీ, రాజస్థాన్ రాయల్స్ ఆరంభం చూశాక.. ఇంకొన్ని పరుగులు చేసి ఉంటే బాగుండేదేమో అనిపించింది. మా బౌలర్లు సరైన సమయంలో బ్రేక్ ఇచ్చారు. గత మూడు మ్యాచుల్లో మేం కనీసం 25 నుంచి 30 పరుగులు తక్కువగా చేశాం. ఈసారి అవే మాకు కలిసొచ్చాయి. ఐపీఎల్‌లో అత్యుత్తమ వేదిక బెంగళూరు. అన్నివేళలా అభిమానులు మాకు మద్దతుగా నిలిచారు. ఇక టాస్ ఎప్పుడూ కీలకమే. మాకు అది కలిసిరాలేదు. ఇక్కడ రెండో ఇన్నింగ్స్‌లో తేమ ప్రభావం ఉంటుంది. బంతిపై గ్రిప్ దొరకడం కష్టం. ఛేదన చేసే వారికి అడ్వాంటేజ్‌గా మారుతుంది. అలాంటప్పుడు తొలి ఇన్నింగ్స్‌లో భారీగా పరుగులు చేయడం అవసరం'' అని విరాట్ తెలిపాడు.




**బాబర్, గేల్‌ను వెనక్కి నెట్టిన కోహ్లీ**

విరాట్ కోహ్లీ ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో రెండో స్థానానికి వచ్చాడు. ప్రస్తుతం సాయి సుదర్శన్ 8 మ్యాచుల్లో 417 పరుగులు చేయగా.. కోహ్లీ 9 మ్యాచుల్లో 392 పరుగులతో ఉన్నాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టీ20ల్లో ఇప్పటికే అతడి అర్ధశతకాలు సెంచరీ మార్కును దాటాయి. తాజాగా చేసిన హాఫ్ సెంచరీతో ఓ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసినప్పుడు కోహ్లీ 62 అర్ధశతకాలు నమోదు చేశాడు. బాబర్ అజామ్ (61)ను అధిగమించాడు. చిన్నస్వామి స్టేడియంలో విరాట్ కోహ్లీ 105 ఇన్నింగ్స్‌ల్లో 3500+ పరుగులు చేశాడు. ప్రపంచ క్రికెట్‌లో టీ20 ఫార్మాట్‌లో ఒకే వేదికపై 3500 పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా కోహ్లీ ఘనత సాధించాడు. ఇప్పటివరకు ముష్ఫికర్ రహీమ్ మిర్పూర్ వేదికగా 136 ఇన్నింగ్స్‌ల్లో 3,373 పరుగులు చేశాడు.టీ20ల్లో క్రిస్ గేల్ అత్యంత డేంజరస్ బ్యాటర్. అతడి రికార్డును విరాట్ కోహ్లీ బ్రేక్ చేశాడు. ఇప్పటివరకు 50+ స్కోర్లను 111సార్లు నమోదు చేశాడు. క్రిస్ గేల్ (110)ను అధిగమించాడు. ఈ జాబితాలో డేవిడ్ వార్నర్ (117) అగ్రస్థానంలో ఉన్నాడు. కోహ్లీ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే ఈ సీజన్‌లోనే వార్నర్‌నూ అధిగమించే అవకాశం లేకపోలేదు.

# పహల్గాం ఎఫెక్ట్.. ఇక భారత్ - పాక్ ఒకే గ్రూప్‌లో తలపడవా?

**దాయాదుల పోరంటే అందరికీ ఆసక్తే. కోట్లాది మంది వీక్షిస్తారు. వ్యూవర్‌షిప్‌లో రికార్డులు కొల్లగొట్టేసే పోరు. అయితే, పహల్గాం ఉగ్రదాడి ఘటనతో ఈ పరిస్థితులు మారిపోయే అవకాశం ఉంది.**




ప్రపంచ క్రికెట్‌లో భారత్ పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఇప్పటికే ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. ఇక భవిష్యత్తులోనూ నిర్వహించే ప్రసక్తే లేదని ఇప్పటికే బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. కేవలం ఐసీసీ ఈవెంట్లలోనే తలపడుతున్నాయి. గ్రూప్ స్టేజ్‌లో భారత్ పాక్ జట్లను ఉంచితే టోర్నీకి ఆకర్షణగా ఉంటుందనే ఉద్దేశంతో ఐసీసీ నిర్ణయం తీసుకొనేది. అయితే, ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం పాకిస్థాన్‌తో గ్రూప్ స్టేజ్‌లో అస్సలు ఆడకూడదని టీమ్‌ఇండియా భావిస్తోందనే వార్తలు వచ్చాయి. ఈమేరకు ఐసీసీకి లేఖ రాసినట్లు కూడా తెలుస్తోంది. భవిష్యత్తులో (ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ) ఎప్పుడూ భారత్ పాక్ జట్లను ఒకే గ్రూప్‌లో ఉంచొద్దని అందులో పేర్కొన్నట్లు సమాచారం. అయితే దీనిపై బీసీసీఐ వర్గాలు స్పష్టత ఇవ్వడం లేదు.

క్రిక్‌బజ్ రిపోర్ట్ ప్రకారం టాప్ బీసీసీఐ అధికారులు ఆ దిశగా ఆలోచన చేసినట్లు కథనాలు వెలువడుతున్నాయి. ''దేశవ్యాప్తంగా ఉగ్రదాడిపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. పాకిస్థాన్‌తో క్రికెట్ సంబంధాలు వద్దనే డిమాండ్లూ వస్తున్నాయి. ఇదే విషయంపై బీసీసీఐ టాప్ ఆఫీస్ బేరర్ ఒకరు ప్రస్తావించారు. చాలా సున్నితమైన అంశం కాబట్టి చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకైతే అలాంటి వార్తల్లో నిజం లేదని భావిస్తున్నా. మున్ముందు ఏం జరుగుతుందో చెప్పలేం'' అని బీసీసీఐ అధికారి పేర్కొన్నారు.

ఇవి ఐసీసీ టోర్నీలు..

ఈ ఏడాది ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీ జరిగిన సంగతి తెలిసిందే. దీనికి పాకిస్థాన్ ఆతిథ్యం ఇచ్చింది. టీమ్‌ఇండియా మ్యాచులన్నీ దుబాయ్ వేదికగానే నిర్వహించారు. చివరికి భారత జట్టే ఛాంపియన్‌గా నిలిచింది. ఇక పురుషుల విభాగంలో ఈ సంవత్సరం ఐసీసీ ఈవెంట్ లేదు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచ కప్ ఉంది. ఐసీసీ టోర్నీ కాకపోయినా ఆసియా కప్ కూడా అభిమానులను ఆకట్టుకొనే టోర్నీనే. భారతే ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ మ్యాచులను తటస్థ వేదికపై నిర్వహించాలని బీసీసీఐ ఏసీసీ భావిస్తున్నాయి. ఇక మహిళల ప్రపంచ కప్ సెప్టెంబర్ అక్టోబర్‌లో జరగనుంది. పాకిస్థాన్ కూడా అర్హత సాధించింది. భారత్‌తో జరగనున్న మ్యాచులను తటస్థ వేదికల్లో నిర్వహిస్తారా? లేదా రద్దు చేస్తారా? అనేది తెలియదు.

